శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## హనుమంత వాహనంపై వెంకయ్య స్వామి



**వెంకటాచలం ఆగస్టు 20 ప్రభాతవార్త** గోలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి 40వ ఆరాధాన మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. వేకువ జామ నుంచి స్వామి వారిని నిత్య పూజలు నిర్వ హించారు. ఉదయం 10 గంటలకు వెంకయ్య స్వామిని హనుమంత వాహన సేవపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవమును మేళా,తాళాలు, మహిళలు కోలాటాలు నడమ ఉత్సహమును నిర్వాహిం చారు. దారి పోడుపునా మహిళలు వెంకయ్య స్వామికి కోబ్బరి కాయలు కోట్టిపూజలు నిర్వహించా రు. ఉ భయ కర్తలుగా ఇందుకూరుపేటకు చెందిన సూదల గుంట నాగార్జునరావు, ప్రేమలత, వ్యవహరించారు. మద్యాహ్నం అన్నదాన ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలుగా ఆరాదాన ఉత్సవాలు నిర్వహించకపోవడంతో ఈఏడాది ఆదిక సంఖ్యలో భక్తులు గోలగమూడి చేరుకోని వెంకయ్య స్వామిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. మెదటి దేవాలయం వద్ద ఈవో బాలసుబ్రమ్మణ్యం దంపతులు పూజలు నిర్వహించారు. రాత్రి గయపాఖ్యానం (వార్‌సీను) సత్యహరిచంద్ర, శ్రీరామంజనేయ యద్దం, నాటకం నిర్వహించారు. రాత్రి 9 గంటలకు వెంకయ్యస్వామిని హంస వాహనసేవపై ఉంచి గ్రామంలో వైభవంగా ఉత్సవము నిర్వహించారు. రాత్రి ఉత్సవ సేవకు మోచర్ల మదు, ఈదూరు, ఉప్పల మోహన్, వరిగొండ, నల్లగుండ్ల గాందీ తెల్లపాడు, వ్యవహరించారు.

**ఆరాదాన ఉత్సవాలు నేడు** ఆరాదాన ఉత్సవాలు నేడు ఉదయం చిన శేష వాహన సేవ, రాత్రి గజ వాహన సేవను నిర్వహించానున్నారు. ఉభయ కర్తలుగా సిహెచ్ శ్రీదర్, నెల్లూరు, నరసింహరా వు, సౌత్ రాజు పాళెం, సుబ్బరాజు, దిలీప్‌కూమర్‌రెడ్డి,, రాత్రి సేవకు డివినాయడు, ఆరుణమ్మ, ఆమంచర్ల వ్యవహా రించును న్నారు. వ్యవహరించునున్నారు.

## 29న ఎస్ఎస్ఎఫ్ క్రీడా ప్రతిభా పురస్కారాలు అందజేత




**నెల్లూరు ఆగస్టు 20 ప్రభాత వార్త-విద్య** సింహపురి ఫౌండేషన్ ఆధ ్వర్యంలో ప్రతిభ కలిగిన క్రీడాకా రులకు ఈనెల 29న మేజర్ ద్యా న్‌చంద్ జన్మదినాన్ని పురస్క రిం చుకుని క్రీడా ప్రతిభాపురస్కా రాలను అందజె య్యనున్నామని ఫౌండేషన్ వ్యవస్దాపక అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాధ్ తెలిపారు. శనివారం నగరంలోని స్దానిక రోషన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో పరిగణలోకి తీసుకున్న 34 క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్దాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు ఈ ప్రతిభా పురస్కారాలను అందజెస్తామన్నారు. అలాగే సౌత్ జోన్ యూనివరి శ్శటీ స్దాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు సైతం పురస్కారాలకు ధరఖాస్తు చేసుకోవచన్నారు. గత రెండేళ్ళుగా క్రీడలు నిర్వహించడం లేదన్న ఆయన రాష్ట్ర స్దాయిలో ప్రధమ స్దాయిలో నిలిచిన జట్టుకు ప్రత్యేక బహుమతిని అందజేస్తామన్నారు. 2011నుండి ఫౌండేషన్ ఆద ్వర్యంలో వేలమంది క్రీడాకారులను, వందలాదిమంది క్రీడా కోచ్‌లను ప్రోత్సహించడం జరిగిందన్నారు. పురస్కారాలకు ధరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు అత్యున్నత స్దాయి దృవపత్రాలను, క్రిందిస్దాయి దృవపత్రాలను విధిగా జతచెయ్యాలని సూచించారు. ఎంపిక కాబడిన క్రీడాకారులకు షీల్డు, సర్టిఫికేటుతోపాటు వారి గురువులను సత్కరిస్తామన్నారు. ఆదివారం నుండి ఎసి సు బ్బారెడ్డి స్టేడియంలో అందుబాటులో ఉంటాయని, ఈనెల 25లోగా క్రీడాకారులు ధరఖాస్తు చేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలకు 9246777777 నెంబరును సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రదాన కార్యదర్శి నిమ్మల వీర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మద్దిపాటి ప్రసాదరావు పాల్గొన్నారు.

## పక్కాగృహాల నిర్మాణం మరింత వేగవంతం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త** జిల్లాలో గృహనిర్మాణం పనులు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆయన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు, పీఎంఏవై గ్రామీణ గృహనిర్మాణ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళులో భాగంగా 58,070 ఇళ్ళు మంజూరయితే అందులో ఇంకనూ రెండువేల ఇళ్ళ నిర్మాణం మొదలుకాలేదన్నారు. అలాగే పీఎంఏవై గ్రామీణ గృహనిర్మాణం పథకంలో భాగంగా 10, 593 ఇళ్ళు మంజూరయితే అందులో 1110 ఇళ్ల నిర్మాణమే మొదలయిందని మిగిలిన 9483 ఇళ్ళ నిర్మాణం మొదలుకాలేదన్నారు. ఈ నేపధ్యంలో ఇళ్ళ నిర్మాణంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలన్న కలెక్టర్ ఇందులో భాగంగా పీఎంఏవై గ్రామీణ ఇళ్ళ నిర్మాణం గ్రౌండింగ్‌మేళాను వచ్చే బుధవారం నిర్వహించాలని ఆ రోజు కనీసం 7 వేల గృహాల నిర్మాణాలు మొదలుపెట్టించాలన్నారు. ఇందుకోసం ముందుస్తుగా సోమ, మంగళ వారాలు ఆప్టేషన్ పనులు, రుణాల మంజూరు, విద్యుత్, నీటిసరఫరా తదితరాలన్నీ సమకూర్చాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరుకు బేస్‌మెంట్ స్థాయికి దిగువన (బిబిఎల్) ఏ ఇల్లూ వుండకూదన్న ఆయనన ఇందుకోసం స్పెషలాఫీసర్లు క్షేత్రస్దాయిలో సచివాలయ సిబ్బందిని కలుపుకొని మరింత శ్రద్ధగా పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజూ లక్ష్యాలను నిర్దేశించుకొని అవి సాధించేలా ప్రణాళికను సిద్దం చేసుకోవాలన్నారు. అక్టోబర్- నవంబర్ నెలల్లో ముఖ్యమంత్రి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం వుందన్న చక్రధర్‌బాబు ఆ సమయంలో గ్రామస్దాయిలో ఇళ్ల నిర్మాణం, సచివాలయాల నిర్మాణం, రైతుభరోసాకేంద్రాల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాల నిర్మాణంపై సీఎం విచారించే పరిస్దితి వుందన్న కలెక్టర్ ఈ నేపధ్యంలో అధికారులు అప్రమత్తంగా వుండాలన్నారు. లబ్దిదారులక పథకాల ప్రయోజనం అందకపోతే సంబంధిత అదికారులే అందుకు బాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని నెలరోజులపాటు తీవ్రంగా శ్రమించి నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి ఇంకా మొదలుపెట్టని ఇళ్ళు బీబీఎల్ స్దాయికి. బీబీఎల్ స్దాయి ఇళ్ళు ఆర్‌ఎల్‌స్దాయికి, ఆర్‌ఎల్ ఇళ్ళు రూఫ్‌లెవల్ స్దాయికి చేరాలని..తదుపరి ఆ ఇళ్ళ నిర్మాణం పూర్తికావాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ఇళ్ళ నిర్మాణంలో జాప్యం జరిగే పరిస్దితి వున్నందున ముందుగానే నిర్ణీత లక్ష్యాలను సాధించేందుకు కృషిచేయాలన్న కలెక్టర్ గృహాలు మంజూరయిన లబ్దిదారులకు బ్యాంక్‌ల నుండి అవసరమైన మేర రుణాలిప్పించాలన్నారు. కాగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, నెల్లూరు మునిసిపల్ కమీషనర్ దామలచెరువు హరిత, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ విభాగాలను తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని అన్ని విభాగాలను కమిషనర్ డి.హరిత శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. కార్యాలయంలోని నాలుగు అంతస్థులలోని రెవెన్యూ అకౌంట్స్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, హెల్త్ విభాగాలను కమిషనర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కారిడార్ ప్రాంతంలో ఉన్న పాత రికార్డులను వెంటనే తొలగించి రికార్డు రూములోకి మార్చాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట ఎస్ఈ సంపత్‌కుమార్, మేనేజర్ రాజేంద్రప్రసాద్, హెల్త్ సెక్షన్ సూపరింటెండెంట్ సులోచన ఉన్నారు.



## ముగిసిన శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు

**నెల్లూరురూరల్, ఆగస్టు20 ప్రభాతవార్త** నగరంలో టిటిడి, విపిఆర్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిర్వహిస్తోన్న శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు శనివారం నిర్వహించిన నిత్యసేవలు, కైంకర్యాలతో ముగిశాయి. వివిద విభాగాల అధికారులు, టిటిడి సిబ్బంది, విపిఆర్ ఫౌండేషన్, శ్రీవారి సేవకుల సమిష్టి కృషితో వైభవోత్సవాలు విజయవంతమ య్యాయి. భక్తులు విరివిగా వైభవోత్సవాల్లో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులయ్యారు. ఉత్సవాలతో నగరంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తిరు నామాల కనువిందుతోపాటూ గోవింద నామ స్మరణలతో నగరం మార్మోగింది. వివిద ప్రాంతాల నుండి భక్తులు విరివిగా శ్రీవారి సేవల్లో పాల్గొని తరించారు. భక్తులకు సౌకార్యలు సమకూర్చడం, ప్రసాదాలు పంపిణీ చేయడంలో విపిఆర్ ఫౌండేషన్ చురుకైన పాత్ర పోషించింది. భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, న్యూఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు దగ్గరుండి మరీ ఏర్పాట్లను సమీక్షించారు. మంగళ వాయిద్యాలు, వేదపండితుల మం త్రోచ్చారణలతో ఉత్సవ ప్రాంగణం భాసిల్లింది. ప్రత్యేక కార్యక్ర మాలు గా నిర్వహించిన సుప్రభాతం, తోమాలసేవ, కొలువు, అభిషేకం, తిరుప్పావడసేవ, అష్టదళపాద పద్మారాధన, సహస్రదీపాలంకరణ, పుష్పయాగం, కళ్యాణోత్సవం, ఏకాంతసేవ కార్యక్రమాలకు భక్తుల నుండి విశేష స్పందన లభించింది. రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, నెల్లూరు పార్లమెంటుసభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధరబాబు, జిల్లా ఎస్పీ విజయరావు, టిటిడి ఇఓ ధర్మారెడ్డి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్సవాల ఏర్పాట్లను సమక్షించారు. భక్తులకు దిశానిర్దేశం చేయడంలో శ్రీవారి సేవకులు చురుకైన పాత్ర పోషించారు.





## క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు మెరుగైన సేవలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవవార్త** వ్యవసాయశాఖాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్దాయిలో పర్యటిస్తూ రైతులకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లా డుతూ వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో వుండాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కొద్దిరోజులలో వరికోతలు మొదలు కానున్న దృష్ట్యా వ్యవసాయశాఖ-పౌర సరఫ రాల సంస్థ-మార్కెటింగ్‌శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఇందుకు అవసరమైన ఈ-క్రాప్ ప్రక్రియ సెప్టెంబర్ 5 నాటికి పూర్తిచేయాలన్న చక్రధర్‌బాబు జిల్లాలో పెండింగ్‌లో వున్న పంట సాగుహక్కు పత్రాలను కౌలురైతులకు త్వరితగతిన అందజేయాలన్నారు. అదేవిధంగా కౌలురైతుందరికీ బ్యాంక్‌ల ద్వారా పంటరుణాలిప్పించాలన్నారు. ఇక జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియలో రైతులను భాగస్వామ్యులను చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదుపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చాలని..పంట సాగుచేసిన ప్రతి రైతూ తన పంటను ఈ-క్రాప్ చేయించుకొనేలా చూడాలన్నారు. రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వానికి ధాన్యం తోలిన రైతులలో ఇంకా చాలామందికి డబ్బులు రాలేదన్న ఆయన తక్షణమే ఆ డబ్బులిప్పించాలన్నారు. అదేవిధంగా డ్రోన్‌ల ద్వారా పురుగుమందుల పిచికారీకి సంబంధించిన సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆయన రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందజేయాలన్నారు. ఇక మెట్ట ప్రాంతాల రైతులను దృష్టిలో వుంచుకొని ఉద్యానపంటలతోపాటు చిరుధాన్యాల సాగును కూడా ప్రోత్సహించాలన్న ఆయన పంటకాలువలకు సంబంధించి రెండేళ్ళ క్రితం జరిగిన మరమ్మత్తులకు సంబంధించిన బిల్లులు ఇకనైనా చెల్లించాలన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ వీరి చలపతి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, ఉద్యానశాఖ ఏడి సుబ్బారెడ్డి, బిందు-సూక్ష్మసేద్య ఏడి శ్రీనివాసులు, మార్కెటింగ్ ఏడి అనితకుమారి, పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మ, మార్క్‌ఫెడ్ ఏడి పవన్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, నాబార్డు డీడీఎం రవిసింగ్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టర్ శివన్నారాయణ, ఏడిలు గుమ్మడి అనిత, శివనాయక్, కన్నయ్య పాల్గొన్నారు.



## వైసిపి నేతల వేధింపులకు దళిత యువకుడు ఆత్మహత్య

### సూసైడ్‌నోట్ వ్రాసి ఆత్మహత్య చేసుకున్న కరుణాకర్



**కావలి..ఆగస్టు 20 ప్రభాతవార్త** కావలి పట్టణం ముసునూరులో నివసిస్తున్న దుగ్గిరాల కరుణాకర్ వైసిపి నేతల వేధింపులవల్ల తాను ఆత్మహత్య చేసుకుం టున్నాని సూసైడ్‌నోట్ వ్రాసి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కరుణాకర్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కుటుంబసభ్యులు శనివారం రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసి గగ్గోలు పెట్టారు. సూసైడ్ నోట్‌లో మృతుడు వ్రాసిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు కావలి వైసిపినేత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలవల్ల తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మృతుడు సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నాడు. ముసునూరులో ఉన్న రెండు చెరువుల్లో ప్రభుత్వం నిర్వహించిన వేలంపాటలో లీజుకు తీసుకున్నట్లు తెలిపాడు. ఈ చెరువుల్లో గత కొంతకాలంగా చేపలను పెంచుతున్నానని తెలిపాడు. చెరువుల్లో చేపలను ఎత్తనీయకుండా వైసిపి నేతల కేతిరెడ్డి జగద్వీర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలు అడ్డుకుంటూ వచ్చాడని ఫిర్యాదు చేశాడు. చెరువులో చేపలు కూడా చనిపోయాయని మృతుడు పేర్కొనిఉన్నాడు. పెట్టిన పెట్టుబడి రాక ఈ నేతల వేధింపులు, దౌర్జన్యాలు తట్టుకోలేక, తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మృతుడు తెలిపాడు. మృతుని సూసైడ్‌నోట్ బయటపడడంతో తీవ్రకలకలం సృష్టించింది. ఈ నేతలిద్దరిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని మృతుని భార్య, కుటుంబసభ్యులు పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టి డిమాండ్ చేశారు.



దీంతో పోలీసులు వారిద్దరిపై కేసు నమోదు చేశారు. న్యాయం చేయాలంటూ శవంతో ధర్నా: వైసిపి నేతల వేధింపులకు తాళలేక దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య సంఘటనలో న్యాయం చేయాలంటూ కావలి రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణంలో మృతుని కుటుంబసభ్యులు, టిడిపి నేతలు కరుణాకర్ మృతదేహంతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఉద్విక్త వాతావరణం నెలకొంది. పోలీసులు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్.ఐ.ఆర్ కాపీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మృతుడి భార్య, కుటుంబ సభ్యులతోపాటు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ రవిచంద్ర, జ్యోతి బాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఏగూరి చంద్రశేఖర్, దళిత నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మృతుని ఇద్దరు కుమార్తెలను చూసిన ప్రతి ఒక్కరూ కంటనీరుపెట్టారు. మృతుని భార్య, కుటుంబ సభ్యుల రోదలతో పోలీసుస్టేషన్ ఆవరణం, వైద్యశాల ఆవరణం దద్దరిల్లింది.

## పీఎంఎస్‌వైఎస్ అర్హులందరికీ వర్తించేలా చర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త** అసంఘటిత కార్మికులు..చిరువ్యాపారుల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ (పీఎంఎస్‌వైఎం) పథకం జిల్లాలోని అర్హులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ సూచించారు. పీఎంఎస్‌వైఎం ఫించన్ పథకంపై శనివారం నెల్లూరులోని జిల్లాపరషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరిగిన వర్క్‌షాప్‌కు చైర్‌పర్సన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ధన్ పింఛన్ పథకంపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం జరపాలని అర్హులందరూ ఈ పథకం ద్వారా లబ్ది పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ వాణి మాట్లాడుతూ ఆజాదీ కా అంత్యోదయ తక్ 90 రోజుల కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 75 జిల్లాలను ఎంపిక చేయగా అందులో మన రాష్ట్రంలోని నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ ఫించన్ పథకాన్ని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగిన అసంఘటిత కార్మికులకు వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చిరువ్యాపారులు...ఆశా వర్కర్లు..అంగన్‌వాడీ కార్యకర్తలు ..ఉపాధిహామీపథకం కూలీలు..వ్యవసాయ కూలీలు..డ్రైవర్లు...చేనేత కార్మికులు...డ్వాక్రా మహిళలు తదితరులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. సంబంధిత వర్గాల వారు వయస్సును బట్టి నెలకు రూ. 55 రూపాయల నుండి రూ. 200 రూపాయల వరకు బ్యాంక్‌లో జమ చేస్తే వారికి 60 సంవత్సరాలు దాటిన తర్వాత నెలకు రూ 3 వేల రూపాయల తగ్గకుండా కేంద్ర ప్రభుత్వం ఫించన్‌గా అందజేస్తుందన్న జెడ్పీ సీఈఓ వృద్దాప్యంలో ఆర్దికంగా భరోసానిచ్చే పీఎంఎస్‌వైఎస్ పథకాన్ని జిల్లాలోని అర్హత కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకం వర్తించాలంటే కామన్ సర్వీస్ సెంటర్లు, సచివాలయాలకు వెళ్ళి ఆధార్‌కార్డు..బ్యాంక్ అకౌంట్..ఫోన్ నెంబర్ తీసుకొనివెళ్ళి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న వాణి పథకంపై అవగాహన కల్పించేందుకే జిల్లాస్దాయిలో ఈ వర్క్‌షాప్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వచ్చిన అసంఘటిత కార్మికులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి గుర్తింపు కార్డులను అందజేయడం గమనార్హం. కాగా ఈ వర్క్‌షాప్‌లో డిఆర్‌డిఎ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ రవీంద్ర, చేనేత-జౌళిశాఖ ఏడిఆనంద్‌కుమార్, మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని, కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వరరావు, మైన్స్ ఎండ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ డైరక్టర్ రత్నాకర్, అసిస్టెంట్ డైరక్టర్ రవీంద్ర, నెల్లూరు నగరపాలకసంస్థ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలోనే బీసీలకు సముచిత స్థానం
## బీసీ సెల్ కార్యదర్శి గంధం అంకయ్య



**నెల్లూరుటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళగిరి నెల్లూరుజిల్లా తెలుగుదేశంపార్టీ బీసీ నాయకులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాయి రాఘవేంద్ర, నెల్లూరు పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి గంధం అంకయ్య, కావలి నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏటూరి శివకుమార్ తదితరులు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడును, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావును మర్యాద పూర్వంగా కలిసి సన్మానించారు. ఈసంధర్భంగా బీసీసెల్ కార్యదర్శి గంధం అంకయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో మునుపెన్నడూ లేని విధముగా పదవులు ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశంపార్టీ అభివృద్ధి కోసం రాష్ట్రంలోని రజకులందరూ తెలుగుదేశంపార్టీ పట్ల ఆకర్షితులయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టి తెలుగుదేశంపార్టీ యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించి 2024లో చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల రజక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో రోజూ హత్యలు, ఆత్మహత్యలు



**కావలి.. ఆగస్టు 20 ప్రభాతవార్త:**జగన్‌రెడ్డి పాలనలో రోజూ హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని, వైసిపి నేతల, పోలీసుల అరాచకాలను అడ్డుకుందామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కావలి ఏరియా వైద్యశాలలో ముసునూరులో ఆత్మహత్య చేసుకున్న దుగ్గిరాల కరుణాకర్ మృతదేహాన్ని శనివారం సాయంత్రం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టిడిపి నేతలతో సందర్శించి నివాళులర్పించారు. మృతుని భార్య, ఇద్దరు చిన్నపిల్లలను చూసి ఆయన చలించిపోయారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. మీకు అండగా ఉంటామని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి నేతలకు పోలీసులు ఊడిగం చేస్తున్నారని అందువల్లే ప్రతిరోజూ హత్యలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. ముసునూరులో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వైసిపి నేత కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డిని ఆనాడే కాళ్లు చేతులు విరగ్గొట్టి ఉండిఉంటే ఈ రోజు దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకుని ఉండేవాడు కాదని సోమిరెడ్డి ఆవేశపూరితంగా మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న నెల్లూరు జిల్లా వైసిపి మూడేళ్ల పాలనలో అరాచకాలు, దాడులతో అట్టుడుకుందన్నారు. ఈ జిల్లాలో దళితులు, బిసిలపై నిత్యం దాడులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యేలకు లైసెన్సులు ఇచ్చారన్నారు. పోలీసులు ఊడిగం చేస్తున్నారన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్‌కు మించి ఆంధ్రరాష్ట్రంలో హింసలు పెరిగిపోతున్నాయన్నారు. ఇటువంటి అరాచకాలు చూడలేకే నక్సలైట్లు పుడుతున్నారన్నారు. ఏ ఒక్కరూ ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. సమాచారం అందిస్తే తామందరం వచ్చి వైసిపి నేతల అరాచకాలను అడ్డుకుంటామన్నారు. దళితులు, బిసిలు, మైనారిటీలకు అండగా ఉంటామన్నారు. ముసునూరు దళిత యువకుడు కరుణాకర్ మృతిని నేషనల్ ఎస్సీకమీషన్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఢిల్లీకి వెళ్లి కలుస్తామన్నారు. వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించేదాకా నిద్రపోయేది లేదన్నారు. దళిత యువకుడు కరుణాకర్ అప్పుచేసి 20లక్షలు పెట్టి చెరువులను వేలంపాట పాడుకుంటే అతనిని బతకనీయకుండా ఆత్మహత్యకు పాల్పడేలా ఈ వైసిపి నేతలు గురిచేశారన్నారు. ఈ కుటుంబానికి న్యాయం జరిగేదాకా పోరాటం సాగిస్తామన్నారు. తడ నుంచి ఉదయగిరిదాకా వైసిపి నేతల, పోలీసుల అరాచకాలకు బలైన కుటుంబాలను కలుస్తామన్నారు. వారికి నైతిక మద్దతుగా నిలిచి పోరాటం సాగిస్తామన్నారు. వైసిపి నేతల అరాచకాలు, పోలీసుల అక్రమాలకు ప్రజలు తిరగబడాలన్నారు. మీకన్నా మేము ముందుంటామన్నారు. ఎవ్వరూ భయపడి ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. సోమిరెడ్డి వెంట టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినాయుడు జ్యోతి బాబురావు, ఎస్.కె. మస్తాన్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, దేవకుమార్‌మాదిగ్, కాకి ప్రసాద్, మన్నం రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, గొట్టిపాటి రాము. చవల రామకృష్ణ, టిడిపి నేతలు పల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీలకు సమాధి రాళ్లుగా మారుతున్న నవరత్నాలు
## మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరావు



**నెల్లూరుటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగన్ నవరత్నాలు రా ష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు సమాధి రాళ్లుగా మారుతున్నాయని మాలమహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకటరావు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్ నందు వివిధ మాల సంఘాల నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా ఖర్చు చేయాల్సిన నిధులు 6200 కోట్ల రూపాయాలను అగ్రవర్ణ కార్పోరేషన్లకు దారి మళ్లించి మాదిగ కార్పొరేషన్‌కు మెండి చెయ్యి చూపించారన్నారు. డాక్టర్ బిర్ అంబేద్కర్ విదేశీ విద్యా, పథకం, ఎన్ఎస్ఎఫ్డీసి, ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి, బ్యాంకు లింకేజీ సబ్సీడి రుణాలు తదితర పథకాలు రద్దు చేయడం ఏంటని ప్రశి ్నంచారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎసీ ్స, ఎస్టీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాలలో ప్రత్యేక అవకాశాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాలమహాసభ నాయకులు మోహన్‌అంబేద్కర్, కొప్పోలు చంద్రశేఖర్, నంబూరు గణేష్, పంచేటి వెంకటేశ్వర్లు, అరవ రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## పంటకు గిట్టుబాటు ధర అందేలా చట్టాలు చేయాలి




**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త :** పంటకు గిట్టుబాటు ధర అందేలా చట్టాలు రూపొందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శిమూలి వెంగయ్య డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ పరిరక్షణ జాత కార్యక్రమంలో భాగంగా మండలంలోని మినగల్లు, పెనుబల్లి, జొన్నవాడ, కాగులపాడు, గ్రామాల రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూలి వెంగయ్య మాట్లాడుతు కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. వ్యవసాయం ను కాపాడుకోవాల్సిన పరిస్థితి నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధివిధానాల కారణంగానే ఆయన ఆరోపించారు. ప్రతి గ్రామంలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలు వారి దృష్టికి తీసుకొని వచ్చారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కి అర్జీల రూపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యాక్షులు గండవరపు శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మన్నెం సురేష్, రైతు సంఘం ఉపాధ్యాక్షులు నాగూర్‌సాహెబ్, కౌలు రైతు సంఘం జిల్లా కమీటి బుజ్జయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తంబి రమణయ్య, రైతు సంఘం నాయకులు గండవరపు శేషయ్య, రైతు సంఘం, వ్యవసాయ సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానీబాషా, మునీర్ అహ్మద్, దత్తశ్రీకోటయ్య, సురేష్, అంకయ్య, బాలుకోటయ్య, నన్నం మాదవయ్య, గండవరపు ప్రవీణ్, గరికపాటి సురేష్‌లు పాల్గొన్నారు.

## వైసిపి నేతల అరాచకాలకు మరో దళితుడు బలి



**కావలి.. ఆగస్టు 20 ప్రభాతవార్త:** జగన్‌రెడ్డి పాలనలో దళితులు, బిసిలు, నిరుపేదలే టార్గెట్‌గా చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్ర దుయ్యబట్టారు. శనివారం ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో పంచభూతాలను దోచుకుంటున్న వైసిపి నేతలు నేడు దళితుల హత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. చెరువుల్లోని ఎర్రమట్టిని కాకుండా దళితులు పెంచుకుంటున్న చేపలను కూడా వైసిపి నేతలు వదలడం లేదని తెలిపారు. వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డిల చిత్రహింసలకు తట్టుకోలేక దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ బలవన్మరణం అత్యంత బాధాకరమన్నారు. కరుణాకర్‌ను ఈ ఇద్దరు నేతలు చేసిన హత్యగా భావిస్తున్నామన్నారు. మృతుడు కరుణాకర్ వ్రాసిన సూసైడ్‌నోట్ ఆధారంగా వారిద్దరిపై చర్యలు తీసుకోవడంతోపాటు బాధిత కుటుంబాన్ని అట్రాసిటి చట్టంకింద ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాస్థాయిలో పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే దుగ్గిరాల కరుణాకర్ సంఘటనను జాతీయ ఎస్సీ కమీషన్ దృష్టికి తీసుకువెళతామని బీద రవిచంద్ర తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు.

## గీతామయి ఆశ్రమంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




**నెల్లూరుటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో శనివారం నెల్లూరు నగరం బాలాజీనగర్‌లోని గీతామయి వృద్దుల ఆశ్రమం నందు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. రామచంద్రరావు జన్మదినం సంధర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసంధర్భంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ ఎదుటి వారి కళ్లలో ఆనందాన్ని చూసి సంతృప్తి పడే వ్యకి ్త రామచంద్రరావు, దానం, దాతృత్వం, దయాగుణం కలిగిన రామచంద్రరావు సహృదయులు, స్నేహభావం కలిగిన వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో అపర్ణ, అసోసియేషన్ సభ్యులు జయవెంకటేష్, భరత్‌కుమార్‌రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోలేరమ్మ తల్లి విగ్రహప్రతిష్టా మహోత్సవ అంకురార్పణ



జలదంకి, ఆగస్టు20, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక పారవశ్యం, ఆమూలాగ్రం భక్తిపారవశ్యం అంతటా అమ్మవారి నామ స్మరణంతో అతి వైభవంగా గ్రామ దేవత పోలేరమ్మతల్లి విగ్రహప్రతిష్టా మహోత్సవ అంకురార్పణ శనివారం అతివైభవంగా జరిగింది. జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాళెంలో నూతనంగా నిర్మించిన అలయంలో ఈఆధ్యాత్మిక క్రతువుకు కార్యవర్గభక్తబృందం శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం గణపతి పూజ, పుణ్యావాహచనం, పంచగవ్య ప్రాచన, మండపారాధన, మూలమంత్రం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ముందుగా మహిళలు కలశాలు నెత్తిన పెట్టుకొని మేళతాళాల మద్య గణాసారులు పూనకంతో ఆలయం చుట్టూ ప్రదక్షణచేసిన ఘట్టం బక్తి పారవశ్యంతో సాగింది. తప్పెట్ల మోతలు, బాణాసంచామోతలు అప్రాంత దద్దరిల్లింది. మద్యాహ్నం వేళ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన, హారతి అనంతరం తీర్దప్రసాద వినియోగం జరిగింది. ఈకార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో భక్తులు తిలకించి పునీతులయ్యారు. నేడు గ్రామోత్సవం కన్నుల పండుగగా చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తూ యువత సమాయత్త మవుతుండడం అందరిలో ఉత్సాహాన్ని నింపింది.

## పోలిచర్లవారి నిశ్చితార్ధ వేడుకల్లో దారపనేని



వరికుంటపాడు, ఆగస్టు20, ప్రభాతవార్త: దుత్తలూరు మండలం తెడ్డుపాడుకు చెందిన పోలాచర్ల సుబ్బారావు, పద్మ దంపతుల కుమారుడు ప్రశాంత్‌కుమార్, శ్రీనివాసరావు, పార్వతి దంపతులకుమార్తె మా ధురిల నిశ్చితార్థం వేడుకలకు కనిగిరి మాజీ ఎ.ఎమ్.సి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పద్మ దంపతులు హాజరై వదూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గోగినేని. వెంకటేశ్వ రరావు, రమణమ్మ, ఏలూరు విజయచంద్రబాబు, సావిత్రి, తిరివీది. రమణయ్య, నవ్య తదితులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గరై ఉపాదికూలీ మృతి

**వరికుంటపాడు, ఆగస్టు20, ప్రభాతవార్త:**మండలంలోని దక్కునూరు గ్రమంలో ఉపాదిపనులకు వెళ్లిన దేవిరెడ్డి. రామిరెడ్డి అనే ఉపాదికూలి పనులకు పోయి పాముకాటుకు గురై చికిత్స పొందు తూ శనివారం మృతిచెందాడు. కుటుంబానికి ఆదార మైన వ్యక్తి మృతిచెందాడని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు మొరపెట్టుకున్నారు.

## మర్రిపాడులో డాట్‌ల్యాండ్ స్పెషల్ గ్రీవెన్స్‌డే

**మర్రిపాడు, ఆగస్ట్20, ప్రభాతవార్త:** మర్రిపాడు తహసిల్దార్ కార్యాలయంలో శనివారం డాట్ ల్యాండ్ స్పెషల్ గ్రీవెన్స్‌డే తహసిల్దార్ హేమంత్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు , రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులకు పేర్నాటి ఉత్పత్తులు అందజేత

నెల్లూరురూరల్, ఆగస్టు20 ప్రభాతవార్త పేర్నాటి సహజ ఉత్పత్తులను రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, టిటిడి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులకు వైకాపా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్ధి పేర్నాటి శ్యాంప్రసాదరెడ్డి శనివారం నగరంలోని వారి స్వగృహంలో అందజేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటూ వ్యవసాయంపై మక్కువతో సేంద్రీయ ఉత్పత్తులను అందిస్తోన్న పేర్నాటిని ఈసందర్భంగా వారు అభినందించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




**కావలి... ఆగష్టు 20 ప్రభాతవార్త** సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని కావలి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్ తెలిపారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు శనివారం కావలి ఇన్‌చార్జి డిఎస్పీ కండె శ్రీనివాసులు ఆధ్వర్యంలో కావలి 1వ, 2వ పట్టణ పోలీసులు సంయుక్తంగా శనివారం కావలిలో భారీ ర్యాలీ నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకుని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసగౌడ్ తెలిపారు. సైబర్‌నేరగాళ్ల బారిన పడొద్దన్నారు. ఇతరులకు ఓ.టి.పి ని షేర్ చేయొద్దన్నారు. మనీ యాప్స్ లోన్లు తీసుకోవద్దన్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, సచివాలయ మహిళా రక్షణాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ కావలి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

## ఘనంగా గునుగుల కిషోర్ పుట్టిన రోజువేడుకలు



**నెల్లూరు ఆగస్టు 20 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ పుట్టినరోజు వేడుకలు ఆపార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ చెన్నారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ 2018లో పార్టీలో చేరిన కిషోర్ నిజాయితీగా నిస్వార్ధసేవలందించారన్నారు. కార్యకర్త స్థాయినుండి జిల్లా ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదగారన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారికి గునుగుల ప్రస్థానం ఒక ఉదాహరణ అని, అలా పనిచేసేవారికి పార్టీ ఎల్లప్పుడూ సముచితస్థానం దక్కుతుందన్నారు. మెగా అభిమానులను, పవన్ అభిమానులను పార్టీ కార్యకర్తలను ఏకతాటిపై తీసుకొచ్చేందుకు కిషోర్ చేసిన కృషి అభినందనీయమన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే వరకు గునుకుల తన సేవలను ఇలాగే కొనసాగించాలని కోరారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి కిషోర్‌ను ఘజమాలతో ఘనంగా సత్కరించారు. నిండు నూరేళ్ల కిషోర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. గునుగుల కిషోర్ మాట్లాడుతు తమపై నమ్మకంతో పార్టీ జిల్లా నాయకత్వానికి ఎంపిక చేసిన జిల్లాఅద్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన జన్మదినోత్సవాన్ని ఘనంగా జరిపిన అంధరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికారంలోకి రావటానికి మరింత కష్టపడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు ప్రశాంత్ గౌడ్ ఆద్వర్యంలో పార్టీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, పేదలకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బద్దేపూడి సుధీర్, కలువాయి సుధీర్, నాయకులు గుడి హరి, ఎస్ పవన్, సుజన్, హేమచంద్ర, ఉమాదేవి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వారంలో నాడు-నేడు పనుల పూర్తి



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త** జిల్లాలో రెండవవిడత మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా మంజూరయిన పనులు వారం రోజుల్లో నూటికి నూరుశాతం పూర్తికావాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు విద్యాశాఖ-ఇంజనీరింగ్‌శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఇందుకు సంబంధించి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేందుకై అమలుచేస్తున్న నాడు-నేడు పథకానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మొదటివిడతలో జిల్లాకు మంచిపేరు వచ్చిందన్న ఆయన రెండవవిడతలో వెనుకబడ్డామన్నారు. ఈ నేపథ్యంలో ఆయా పనుల పూర్తి చేసేందుకు శ్రద్ధ చూపాలన్న చక్రధర్‌బాబు వారం రోజుల్లో జిల్లాలో జరుగుతున్న నాడు-నేడు రెండవవిడత పనులు నూటికి నూరుశాతం పూర్తికావాలన్నారు. సంబంధిత పాఠ శాలల పరిధిలోని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజూ పనుల ప్రగతిని పరిశీలించాలన్న కలెక్టర్ జరిగిన పనులకు సంబందించి బిల్స్‌ను అప్‌లోడ్ చేయాలన్నారు. ఇక ప్రధానోపాధ్యాయులు-పేరెంట్స్ కమిటీ సభ్యులు పనులు జరుగుతున్న తీరును పరిశీలించాలన్న ఆయన ఎంఈఓలు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రమేష్, సమగ్ర శిక్షణ ఏపీడీ ఉషారాణి, ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ రంగప్రసాద్, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ రవీంద్ర, ఎల్‌డీఎం శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్-పంచాయితీరాజ్ ఇంజనీర్లు, ఎంఈఓలు పాల్గొన్నారు.

## యంపి ఆదాలపై దుష్ప్రచారాలు చేయోద్దు




**కావలి...ఆగస్టు20 ప్రభాతవార్త** పెద్దమనిషి, మంచి నాయకుడు యంపి ఆదాలపై లేనిపోని నిరాదారమైన దుష్ప్రచారాలు చేయోద్దని వైసిపి రాష్ట్ర రాజకీయ సలహా కమిటి సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్టు క్లబ్బులో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి వైసిపి పార్టీని వేడుతున్నట్లు చేస్తున్న ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. సిఎం జగన ్మోహన్‌రెడ్డి పాలనలో అంకితభావంతో ఆదాల పనిచేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్లమెంటు సమావేశాల్లో వినూత్నమైన, విలక్షణమైన రీతిలో సమస్యలపై ప్రస్తావిస్తున్నారన్నారు. ఈ జిల్లా సమస్యలపై పార్లమెంటులో ఆదాల తన వాణిని వినిపిస్తూ ప్రత్యేకతను చాటి చెబుతున్నారన్నారు. నెల్లూరు జిల్లా పార్లమెంటు పరిధిలో అన్ని నియోజవర్గాల ఎమ్మెల్యేలతో సఖ్యతగా ఉంటూ ఎంపీ గ్రాంటుకు అందరికి కేటాయిస్తున్నారన్నారు. ఈ జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఇద్దరూ కలిసి అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో వైపిపి పార్టీ నుంచి ఆదాల పోటీ చేస్తారన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. ఎంపీగా గెలిచారన్నారు. ఆయన ఎక్కడ పోటీచేసినా విజయం సాధించే నేతగా పేరు గడించారన్నారు. అలాంటి మంచి నాయకుడిపై విమర్శలు, దుష్ప్రచారాలు చేయడం మంచి పద్దతి కాదన్నారు. ఆయన జగనన్న వెంటే ఉంటారన్నారు. తాను ప్రత్యక్ష రాజకీయాలలోనే కొనసాగుతున్నానని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు స్పష్టం చేశారు. జగనన్న ఆదేశిస్తే ఎక్కడినుంచైనా ఎమ్మెల్యేగా పోటీచేస్తానన్నారు. జగనన్న బాటలోనే పయనిస్తానన్నారు.

## దళిత యువకుడు కరుణాకర్ మృతికి కారకులను శిక్షించాలి



**కావలి.. ఆగస్టు20 ప్రభాతవార్త** ముసునూరులో దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బిజెపి కావలి పట్టణ మాజీ అద్యక్షురాలు పద్మావతి శ్రీదేవి డిమాండ్ చేశారు. శనివారం కావలి రూరల్ పోలీసుస్టేషన్ ఆవరణంలో మృతుని భార్య, ఇద్దరు పిల్లలను ఆమె ఓదార్చారు. 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ప్రతినెలా మృతుడి బిడ్డల అకౌంట్‌లో వెయ్యిరూపాయల నగదు వేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మృతుడు కరుణాకర్ వ్రాసిన సూసైడ్‌నోట్‌లో దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలన్నారు. కరుణాకర్ మృతిపై సి.బి.ఐ విచారణ జరిపించాలని భారతీయ జనతాపార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ విషయాన్ని బిజెపి జిల్లా అద్యక్షుడు దృష్టికి కూడా తీసుకువెళతామన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి



**ఉలవపాడు రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం పెద్దపట్టపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఆవుల సోమయ్య, లక్ష్మమ్మ కుమారుడు నాగార్జున, సుమ వివాహానికి కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆవుల వాసు, సుదర్శి శ్రీనివాసులు, రాచగల్ల శివ, తొట్టెంపూడి మాల్యాద్రి, మిరియం మల్లిఖార్జున, యలమంద, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చుక్కల భూములపై ప్రత్యేక గ్రీవెన్స్‌డే



**సైదాపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో చుక్కల భూముల క్రమబద్ధీకరణ కొరకు నిషేదిత భూముల జాబితా నుంచి సర్వే నెంబర్లు తొలగించేందుకు తహసీల్దారు పి.కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కల భూములకు సంబంధించిన భూ యజమానులు వారి వద్ద ఉన్న రికార్డులను తహసీల్దారుకు అందించి పట్టాదారు పాసుపుస్తకాల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. తహసీల్దారు పి.కృష్ణ మాట్లాడుతూ మండలంలో చుక్కల భూములకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్‌డే నిర్వహించిన సందర్భంగా సుమారు 24 మంది చుక్కల భూములు కలిగిన భూ యజమానులు వాటికి సంబంధించిన పలు రికార్డులను అందించి పట్టాదారు పాసుపుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా అధికారులకు నివేదికను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దారు విజయలక్ష్మీ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధికి నిర్వచనం జగనన్న



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త:** ఒక్క లక్షా 56 వేల కోట్లు సంక్షేమ పధకాలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని సంగం మండలం జడ్‌పిటిసి మెంబర్ రావుల లక్ష్మీ, రావుల ప్రసాద్ కొనియాడారు. మండలకేంద్రమైన సంగంలోని బిట్-1 ప్రాంతంలో వారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వాదంతో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరు విశేష ఆదరణ చూపుతున్నారని అన్నారు.దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి కుటుంబానికి సంక్షేమపధకాలు అందజేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వారు తెలిపారు.పాదయాత్రలో చెప్పిన విధంగా నవరత్నాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత ముఖ్యమంత్రి అని వారు కొనియాడారు.ఈకార ్యక్రమంలో అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి,గిరి, సచివాలయ సిబ్బంది.వాలింటర్లు ,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌డిఒ కార్యాలయంలో అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు



**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు సంబంధించి ఈనెల 25న నెల్లూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఒ సౌజన్య తెలిపారు.అప్లై చేసుకున్నవారు ఉదయం ఆర్‌డిఒ కార్యాలయమునకు హాజరు కావలని ఆమె పిలుపునిచ్చారు.

## దోమల నివారణపై అవగాహన ర్యాలీ



**ఉలవపాడు రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్త :** మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పీలతో, ఆశా కార్యకర్తలతో, సూపర్‌వైజర్, సిబ్బందితో వైద్యాధికారి వారు డాక్టర్ కే.శ్రీనివాసులు, డాక్టర్ టి.రమ్యజ్యోతి ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ దోమల నివారణ పద్ధతులు గురించి ఫీల్డ్ స్టాఫ్‌కు తెలియజేశారు. ఫ్రైడే ఫ్రైడే ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సూపర్‌వైజర్ సాఫ్ట్ పి.లక్ష్మీ నారాయణ, బీవీ రామిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**కొండాపురం,ఆగస్టు20,ప్రభాతవార్త:** కొండాపురం మండలం ఉప్పులూరు సమీపాన వున్న వాగునుంచి ఓట్రాక్టర్ యజమాని అతిరహస్యంగా కొంతకాలంగా ఇసుకను తరలిస్తున్నాడు.ఈసమా చారం తెలుసుకున్న సబ్ అదికారులు కాపుకాచి ట్రాక్టర్‌ను పట్టుకుని కొండాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.కొండాపురం ఎస్.ఐ ఎస్.కె ఖాజావలి కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నా మన్నారు.మండలంలో ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలి




**కొండాపురం,ఆగస్టు20,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొండాపురంలో శనివారం ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలి నిర్వహించడం జరిగిందని కొండాపురం వైద్యాదికారి నశీరుద్దీన్ తెలిపారు.తొలుత వైద్యశాల నుండి మైన్‌రోడ్ వెంబడి నాలుగు రోడ్ల కూడలివరకు ర్యాలీగా వచ్చి మానవహారం ఏర్పాటుచేశారు.చేయీ,చేయీ కలుపుదాం మలేరియా,డెంగ్యూ వ్యాధులను నివారిద్దా ప్రతి శుక్రవారం డ్రైడే పాటిద్దా దోమ పుట్టరాదు దోమ కుట్టరాదు,పరిశరాల పరిశుభ్రంగా వుంచండి దోమల వ్యాప్తిని అరికట్టండి,నీటి తొట్టెలపై మూత, దోమల పురుగుదలకు కొత వంటి నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో వైద్యాదికారిణి చందనప్రియ,కావలి మలేరియా సబ్‌యూనిట్ అదికారి రవికుమార్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**బిట్రగుంట,ఆగస్టు20,ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్తానంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగాప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీప్రసన్నవే ంకటేశ్వరస్వామిని శ్రీకృష్ణుని అవతారంలో కొండపైనుండి మెట్లవద్ద గొల్ల మండపం వద్దకు తీసుకువచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. చుట్టూప్రక్కల గ్రామాలనుంచి భక్తులు తరలి వచ్చి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజనులకు చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు కల్పించాలి



**సైదాపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన కుటుంబాలకు చెరువులలో చేపలు పట్టుకునే హక్కును కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డి.పి.పోలయ్య తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పరిపాలనలో గిరిజనులకు సంక్షేమ పథకాలు సరిగా అందడంలేదని ధ్వజమెత్తారు. గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి వేలంపాటలు పెట్టడం ద్వారా గిరిజనులకు చేపలు పట్టుకునే అవకాశం లేకుండా పోతుందని, దీంతో వారు రోడ్డున పడుతున్నారని తెలిపారు. గతంలో ఐటిడిఎ ద్వారా గిరిజనులకు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేసి భూమి లేని వందలాది గిరిజన కుటుంబాలకు భూ పంపిణీ చేశారని, అలాగే ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి మౌలిక వసతులు కల్పించారని తెలిపారు. నెహ్రూ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా వ్యవసాయానికి కరెంటు, బోర్లు, మోటార్లతో పాటు సబ్సిడీ విత్తనాలు, పంట రుణాలు, కులాంతర వివాహాలకు ఆర్థిక సాయం అందించేవారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సంక్షేమ పథకాలను పక్కన పెట్టడంతో గిరిజన బతుకులు మరింత కష్టానికి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 25న అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో జరగనున్న గిరిజన జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కె.రమేష్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మండల నాయకులు వై.సుబ్బయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతాప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం కింద చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని డ్వామా పీడీ డి. వెంకట్రావు అన్నారు. కోవూరు మండలంలోని చెర్లోపాళెం గ్రామంలో ఈ పథకం కింద జరుగుతున్న పనుల్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడూ ఈ పథకం ద్వారా పనులు చేపట్టే కూలీలు వేళలుపాటించడమే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన నియమనిబంధనలకు లోబడి పనులు చేయాలన్నారు. డ్వామా సిబ్బంది ఈ పథకం కింద మరింతమంది కూలీలకు ఉపాధి కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీవో సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ దాష్టికం...చిన్నారిపై చాకుతో కాల్చివాతలు



**బిట్రగుంట,ఆగసు20,ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలోని బృందావనం అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన టీచర్ భవాని కేంద్రానికి వస్తున్న బాలిక శ్రీలక్ష్మి తన మాట వినడంలేదని వికృతచేస్టలతో బాలికపై చాకుతో కాల్చి తీవ్రంగా కాల్చిన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బోగోలు ఆర్.సి.ఎం హైస్కూలునందు మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహిస్తూ వుంటారు.ఐతే బృందావన కాలనీకి చెందిన నిర్వాహకురాలు భవాని శ్రీలక్ష్మి అనే చిన్నారిబాలిక తన మాట వినడంలేదని చాకును కాల్చి శరీరంపై గాయాలపాల్జేసింది తల్లిదండ్రులు మూడు రోజులనుంచి మదనపడుతూ ఎట్టకేటకు మాజీ ఎం.పి.టి.సి సభ్యుడు వై.సి.పి మండల యువత అద్యక్షులు మేకల శ్రీనివాసుల ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి బాలికకు జరిగిన అన్యాయాన్ని వారి తల్లి,దండ్రులు వివరంచారు.ఈసందర్భంగా మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ చంటి బిడ్డల్ని కన్న బిడ్డలుగా చూచుకోవాల్సిన అంగన్‌వాడీ టీచర్ ఈఘాతుకానికి పాల్పడడం సభ్యసమాజం తలదించుకునేలా చేసిందన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబందితశాఖ ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని డిమాం డ్‌చేశారు.ఈవిషయాన్ని స్తానిక శాసనసభ్యుడు రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి జిల్లా కలెక్టర్‌ద్వారా ఆకుటుంబానికి న్యాయం జరిగేలా బరోసాయిచ్చరు.అంతేకాకుండా ఆర్.సి.ఎం హైస్కూలులో మూడు కేంద్రాలు ఒకేచోట నిర్వహిస్తూ తగినంతమంది విద్యార్దులు హాజరుకాకుండా ప్రభుత్వం అందజేసే ఘోషకసరకులు దుర్వినియోగం అవుతున్నాయని గతంలోఉన్నతాదికారుల దృష్టికి తీసుకుపోయినా చర్యలు తీసుకోలేదని విమర్షించారుదారుణానికి పాల్పడిన అంగన్‌వాడీ టీచర్ సస్పెన్షన్...బోగోలు బృందావన్‌కాలనీకి చెందిన అంగన్‌వాడీ టీచర్ భవాని చిన్నారిని గాయపరచిన సంఘటన తన దృష్టికి రావడంతో ప్రాదమికసమాచారం మేరకు అంగన్‌వాడీ టీచర్‌ని సస్పెండ్ చేస్తున్నట్లు కావలి సి.డి.పి.ఒ పద్మజాకుమారి విలేఖర్లకు తెలిపారు.ఈవిషయమై బోగోలులో ఈనెల22వ తేదీన బాలికల తల్లి,దండ్రుల సమక్షంలో విచారణజరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## బోగోలులో చుక్కలభూములపై ప్రత్యేక గ్రీవెన్స్




**బిట్రగుంట,ఆగస్టు20,ప్రభాతవార్త:** బోగోలు తహసిల్‌దార్ కార్యాలయంలో శనివారం చుక్కల భూముల క్రమబద్ధీకరణ నిషేదిత భూముల జాబితా నుండి తొలగింపుపై స్పషల్ గ్రీవెన్స్‌డే నిర్వహించారు.మండల తహసిల్‌దార్ లక్ష్మీనారాయణ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు గతంలో మీసేవద్వారా ధరఖాస్తు చేసుకున్న వారివద్దనుండి గ్రమాల వారీగా ప్రత్యేక కౌంటర్లుఏర్పాటుచేసి తగిన ఆదారాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్‌దార్ జి.వెంకటేశ్వర్లు,గ్రామ రెవిన్యూ అదికారులు పాల్గొన్నారు.

## జగదేవిపేటలో ఉచిత కంటి వైద్యశిబిరం

**ఇందుకూరుపేట ఆగష్టు 20 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు తిక్కవరపు రామచంద్రారెడ్డి,దేవసేనమ్మ జ్ఞాపకార్ధం తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి దీప్తి,శంకరనేత్రలయ కంటి వైద య్శాల చెన్నై, సంయుక్త ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తిక్కవరపు శ్రీదర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.21 ఆదివారం నుండి 27 శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి మద్యహ్నాం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కంటి చికిత్సను నూతన పద్ధతిలో చేయనున్నట్లు తెలిపారు.ఈ చికిత్సకు ఎటువంటి నగదు చెల్లించనవసరం లేదు. చికిత్స కు వచ్చువారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకొని రావాలెను.వర్షం వచ్చిన కంటి చికిత్స చేయనున్నట్లు తెలిపారు.కంటి అద్దాలు,మందులు,ఐఒఎల్ లెన్స్ ఉచితంగా పంపిణి చేయనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గొర్రెలకు నట్టల నివారణా మందు పంపిణీ



**వింజమూరు,ఆగస్ట్20,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని కోకావారిపాళెంలో పశువులకు, గొర్రెలకు నట్టల నివారణా మందును ఎల్‌ఎస్‌ఎ వై.కృష్ణయ్య పర్యవేక్షణలో ఎహెచ్‌ఎ పి.వి.శేఖర్ 679గొర్రెలకు, 97మేకలకు తాపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జీవాలు రోగాల బారిన పడకుండా సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల జీవాల యజమానులకు అవగాహన కల్పించి ముందస్తు చర్యల్లో భాగంగా నట్టల నివారణా మందును అందించామన్నారు. ఈకార్యక్రమంలో పశుపోషకులు పాల్గొన్నారు.

## పేదలందరికి సంక్షేమపథకాలు



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికి సంక్షేమపధకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన సంగంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వస్తున్నాయా లేదా అని ఆయన ప్రజల్ని ప్రశ్నించారు.సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరాతీశారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఏ ప్రభుత్వం హయాంలో ప్రజలు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమపధకాలు పొందలేదని అన్నారు.కుల,మత,పార్టీలకు అతీతంగా సంక్షేమపధకాలు అమలు చేసిన ఘనత జగనన్న కే దక్కిందని అన్నారు.అర్హత ఉండి ఏఒక్క సంక్షేమపథకం మంజూరు కాకపోయినా తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈకార్య క్రమంలో వైసిపి నాయకులు మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి,జడ్‌పిటిసి రావుల లక్ష్మీ,కంతాబత్తిన రఘునాదరెడ్డి, సొసైటీ చైర్మన్ పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, కోటు రమణారెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి,రావుల ప్రసాద్‌గౌడ్ ,గంగిశెట్టి మల్లికార్జున, బాల చంద్రారెడ్డి,కాకుమధు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు



**వింజమూరు,ఆగస్ట్20,ప్రభాతవార్త:** వింజమూరు ప్రధాన రహదారి కిరువైపులా ఉన్న దుకాణాదారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఆక్రమణలు చేపడితే చర్యలు తప్పవని కలిగిరి సిఐ సాంబశివరావ్, ఎస్ఐ జంపాని కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక శివాలయం వద్దనుండి రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. కొన్ని చోట్ల రోడువరకు ఆక్రమించుకొని దుకాణాలను ఏర్పాటు చేసి ఉన్న వారికి స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డుకిరువైపులా ఆక్రమణలను తొలగించి వాహన రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా చేశామని కానీ ప్రస్తుతం ఆక్రమణదారులురోడ్డుపైకి చొచ్చుకురావడం వాహనాలకు, పాదచారులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుగా పంచాయతీ, పోలీసులు సంయుక్తంగా నోటీసులు అందించి స్వచ్ఛందంగా తీసుకోవాలన్నారు. అప్పటికీ తొలగించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ బాలురు ద్విచక్రవాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తూ అందులో డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఈ విధంగా ప్రయాణించడం వలన ప్రమాదాలు జరుగుతాయని అలాంటప్పుడు వారి తల్లిదండ్రులు కూడా బాధ్యులవుతారన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా వాహన ధృవపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మండలంలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని అలాంటివారిపై ప్రత్యేక నిఘా ఉంచామని ట్రాక్టర్ యజమానులు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కల భూముల గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ



**చేజర్ల,ఆగస్ట్20,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్లలో శనివారం నిర్వహించిన చుక్కల భూముల ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్‌కు పెద్దఎత్తున రైతులు హాజరయ్యారని చేజర్ల తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణయ్య పేర్కొన్నారు. రైతులు ఎంతో కాలంగా ఉపయోగించుకుంటున్న భూములను అమ్ముకోలేక పక్కవారికి ఇచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనుభవంలో ఉన్న రైతుకే భూములపై హక్కులు కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ఏరా ్పటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు . నిషేధిత భూముల జాబితా (22ఎ) లిస్టునుంచి సర్వేనెంబర్లు తొలగించుటకు మీసేవ ద్వారా అందిన అర్జీలకు గ్రీవెన్స్‌డే నిర్వహించామన్నారు . మీ సేవ ద్వారా అందిన 54 సమస్యలకు సంబంధించి డాకు ్యమెంట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీరందరూ భూములకు సంబంధించిన ఆధారాలతో తహసిల్దార్ కార్యాలయానికి రావాలని ఆయన కోరారు . కొత్తగా దరఖాస్తు చేసుకోవడం లో ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వందమంది వరకు రైతులు హాజరయ్యారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్, ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి, వైఎస్‌ఆర్‌సిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి,వైఎస్‌ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వైకాపా నాయకుడు కొమ్మి సిద్ధులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో ఉచిత మెగా వైద్య శిబిరం నేడే

**చేజర్ల,ఆగస్ట్20,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్లలో ఆదివారం దివంగతమంత్రి మేకపాటి గౌతంరెడ్డి స్మారకంగా ఆత్మకూరు అభిరాం హాస్పెటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని అభిరాం హెల్త్ అండ్‌ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు . జనరల్ మెడిసిన్, డయాబెటిస్, చిన్నపిల్లల వ్యాధులకు సంబంధించి , గర్భకోశ వ్యాధులకు సంబంధించి , కీళ్ళు, ఎముకలు, నరాలకు సంబంధించిన డాక్టర్లతోపాటు గుండెసంబంధిత వ్యాధులకు సంబంధించి న డాక్టర్లు కూడా కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఉదయం 6.30నుంచి రక్తపరిక్షలు నిర్వహిస్తారన్నారు .9నుండి 2గంటల వరకు రోగుకలు వైద్య సేవలు అందజేస్తారన్నారు. డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్, మేకపాటి దీప్తి, కనుపర్తి పూజిత, ఎం.చంద్రవినోద్‌కుమార్‌రెడ్డి, ఎ.జి.సంబంద్, ఆయేషా, సుభాష్, ప్రియాంక, రూత, రాంప్రసాద్‌లు వైద్యశిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .

## రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారం అందుకున్న శ్రీనివాసులు



**బుచ్చి ఆగష్టు 20 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామీణ పశువైద్యాధికారి ఆర్ శ్రీనివాసులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఆజాదిక అమృత మహోత్సవాలలో భాగంగా ఆయన రాష్ట్ర పశుసంవర్ధకశాఖా మంత్రి డాక్టర్ సిద్దిరి అప్పలరాజు చేతుల మీదుగా మంగళగిరిలో ఈ అవార్డు అందుకున్నారు.ఈ సంద్భంగా ఆయనను గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య ,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాదరావు,జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ గుమ్మా రఘురామయ్య పలువురు అభినందనలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త** సంగం–కొరిమెర్ల రహదారిలో రెండు మోటార్‌బైకులు ఢీకొని క్షతగాత్రులు రోడ్డుపైన పడివున్నారు. అదే సమయంలో చిరమనలో గడపగడపకు కార్యక్రమాన్ని ముగించుకొని వస్తున్న ఆత్మకూరు శాసనసభ్యులు మేకటి విక్రమ్‌రెడ్డి సంఘటన గమనించారు .వాహనం దిగి 108 వాహనాన్ని పిలిపించి క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు .క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలని పోలీసులకు సూచించారు.ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును చూసి పలువురు ప్రశంసించారు.

## ఎం.మల్లేశ్వరి. ఉత్తమ సంక్షేమాధికారిగా ఎం.మల్లేశ్వరి



**అనంతసాగరం, ఆగస్ట్20, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం రేవూరు , అనంతసాగరం సంక్షేమాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం.మల్లేశ్వరి ఉత్తమ సంక్షేమాధికారిగా జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు , నెల్లూరుజిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ల నుండి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి , కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఉత్తమ సంక్షేమ అధికారిగా పత్రాలు అందుకున్న మల్లేశ్వరిని నాయకులు, సిబ్బంది అభినందించారు.

## ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం వేగవంతం కావాలి



**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త** : ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన కార్యక్రమాన్ని బూత్ లెవల్ అధికారులు మరింత వేగవంతం చేయాలని తహశీల్దారు పద్మజ తెలిపారు. కోవూరులోని తహశీల్దారు కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దీంతో పాటు ఓటు నమోదు, మార్పులు తొలగింపుల కార్యక్రమం కూడా సంబంధిత ఓటర్లలో అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు 17 సంవత్సరాలు దాటిన ప్రతీ యువతీ, యువకులకు ఓటు నమోదు చేసుకొనే అవకాశం కల్పించాలన్నారు. ప్రతీ బీఎల్‌వో వారిపరిధిలో ఓటర్లను కలుసుకొని ఆధార్ తోపాటు ఫోన్ నెంబర్ కూడా తప్పక తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. ఈకార్యక్రమంలో డీటీ ఇలియాజ్, ఎలక్షన్‌సీనియర్ అసిస్టెంట్ ఉరూజ్, రెవెన్యూ ఇనస్పెక్టర్లు రాకేష్, రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, బీఎల్‌వోలున్నారు.

## ఈనెల 25న అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు



**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోవూరు మండలానికి సంబందించి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టుకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 25న నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ సీడీపీవో సౌజన్య తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ ఈ అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమయొక్క ఒరిజినల్ సర్టిఫికేట్లు, జెరాక్స్ కాఫీలతోపాటు ప్రాజెక్టు ఆఫీసు నుంచి పొందిన కాల్ లెటర్‌తో తప్పనిసరిగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## నగరంలో వైభవంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ



**నెల్లూరురూరల్, ఆగష్టు20 ప్రభాతవార్త** వినాయకచవితి సందర్భంగా నగర, రూరల్ పరిధిలో నిర్వహించే గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద స్వరాల చెరువులో శనివారం గణేష్ నిమజ్జన ఘాట్ పనులను ప్రారంభించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటి సలహాలు, సూచనల మేరకు ఘాట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గణేష్ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేష్ నిమజ్జన ఘాట్ నిర్మాణానికి రూ.25లక్షలు ఎంపి గ్రాంటు నిధులు మంజూరు చేసిన రాజ్యసభసభ్యులు, జిల్లా వైకాపా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఘాట్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేస్తామని హామి ఇచ్చారు. తనతో పాటూ స్థానిక కార్పోరేటర్ విజయలక్ష్మి, వైకాపా సీనియర్ నాయకులు మురళీకృష్ణ తదితర అధికారులు, నాయకులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది




**సైదాపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నోటి రమణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి నిత్యం ప్రజల కోసం పాటుపడుతూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో ఉన్న సచివాలయాల సిబ్బంది ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కలిచేడు గ్రామ సర్పంచు ఎస్.సురేష్‌బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కమనీయం..శ్రీశ్రీనివాస కళ్యాణం





**నెల్లూరురూరల్, ఆగష్టు20 ప్రభాతవార్త** శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం శనివారం కమనీయంగా సాగింది. నగరంలోని ఎసిస్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థానములు, విపిఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తోన్న శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. శనివారం ప్రత్యేక సేవగా నిర్వహించిన కళ్యాణోత్సవం వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ కమనీయంగా సాగింది. టిటిడి చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, వేమిరెడ్డి దంపతులు శ్రీవారికి పట్టువస్రాలు సమర్పించారు.వైభవోత్స వాలు చివరిరోజూ శనివారం కావడంతో శ్రీవారి నిత్యసేవలు, కైకర్యాల్లో భాగస్వాములై దర్శించుకుని తరించేందుకు అసంఖ్యాకంగా భక్తులు తరలివచ్చారు. శ్రీవారి సేవలు, కైంకర్యాల సందర్భంగా గోవింద నామస్మరణలతో వైభవోత్సవ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రాకపోకలతో వైభవోత్సవ ప్రాంగణం కితకితలాడింది. వైభవోత్సవాలకు భక్తుల నుండి విశేష స్పందన లభించడంతో వివిద ప్రాంతాల నుండి భక్తులు విరివిగా వైభవోత్సవాల్లో పాల్గొన్నారు. శ్రీవారి వివిద సేవలు, కైంకర్యాల్లో పాల్గొని, మొక్కులు తీర్చుకుని భక్తజనం పునీతులయ్యారు. భక్తజనావళికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమయిన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి సేవలు, కైంకర్యాలు ఒకే వేదికపై దర్శించుకునే మహద్భాగ్యం కలిగించినందుకు రాజ్యసభసభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమిరెడి ప్రభాకరరెడ్డి, ఎల్‌ఎసిఎస్వీ టెంపుల్ అధ్యక్షులు వేమిరెడి ప్రశాంతిరెడ్డిలకు భక్తులు ధన్యవాదాలు తెలియజేశారు. భక్తులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు ఉచితంగా అందజేస్తున్నారు. శ్రీవెంకటేశ్వర దివ్య దర్శన ఆధ్యాత్మిక అనుభూతిని సామాన్య భక్తులకు చేరువచేశే సంకల్పంతో నిర్వహించిన వైభవోత్సవాలు విజయవంతమయ్యాయి.

**శ్రీవారికి వైభవంగా పుష్పయాగం:** ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం నిర్వహించిన శ్రీవారి పుష్పయాగం కన్నులపండువగా సాగింది. స్వామివారికి ప్రీతిపాత్రమైన వివిద పరిమళ సుగంధ పుష్పాలతో నిర్వహించిన పుష్పయాగానికి భక్తులు పోటెత్తారు. తెలిసీ తెలియక జరిగే లోపాలకు ప్రాయశ్చిత్తంగా నిర్వహించే పుష్పయాగంతో సమస్త దోషాలు తొలగిపోతాయని ప్రతీతి. శనివారం సుప్రభాతం, తోమాలసేవ, కొలువు, అర్చన, నివేదన, శాత్తుమొర, పుష్పయాగం, సహస్రదీపాలంకరణసేవ, కళ్యాణోత్సవం, వీధిఉత్సవం, కైంకర్యం, ఏకాంతసేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు శ్రీవారిని దర్శించుకుని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని రాజ్యసభసభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు వేమిరెడి ప్రభాకరరెడ్డి, ఎల్ఎ సి ఎస్వీ టెంపుల్ అధ్యక్షులు వేమిరెడి ప్రశాంతిరెడ్డి కోరారు. టిటిడి గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివా సులును ఈసందర్భంగా సత్కరించారు. రాష్ట్ర వ్య వసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రాజ్య సభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, న్యూఢిల్లీ స్థా నిక సలహామండలి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ హిమవతి, ప్రధానార్చకుల్లో ఒకరయిన వేణుగోపాలదీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ, ఎవిఎస్వో నారాయణ, ఓయస్‌డి పెంచల్‌రెడ్డి, విపిఆర్‌విద్య సిఇఓ నారాయణరెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 23న నెల్లూరులో జాబ్‌మేళా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఈనెల 23న నెల్లూరులోని విఆర్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారి విజయ వినీల్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిలయన్స్ రీటెయిల్ లిమిటెడ్..ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్..శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్‌మేళాకు హాజరి 145 పోస్టులకు సంబంధించి అర్హులను ఎంపిక చేసుకుంటారన్నారు. 19 నుండి 32 సంవత్సరాలలోపు వయస్సు కలిగి టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హత కలిగిన యువతీయువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొన్న విజయ వినీల్‌కుమార్ జాబ్‌మేళాకు హాజరయ్యేవారు తమతో రెస్యూమ్, ఆధార్‌కార్డు జెరాక్స్ తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 7382391116, 9381265558 నెంబర్లను సంప్రతించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

## వైఎస్‌ఆర్ చేయూతకై దరఖాస్తుల స్వీకరణ



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త** వైఎస్ఆర్ చేయూత పథకం వర్తింపజేసేందుకై అర్హత కలిగినవారి నుండి గ్రామ–వార్డు సచివాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కలెక్టరేట్ ఆవరణంలోని డిఆర్‌డిఏ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 45–60 సంవత్స రాల లోపు వయస్సు కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ. మైనారిటీ మహిళలను ఆర్థికంగా ఆదుకొనేందుకు ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత పథకంలో భాగంగా ఏడాదికి రూ. 18,750 రూపాయలు అందజేయడం జరుగుతోందన్నారు. ఇప్పటికే రెండు విడతలుగా ఈ మేరకు ఆర్థికసాయం అందజేయడం జరిగిందన్న పీడీ మూడవ విడత చెల్లింపు సెప్టెంబర్ నెలలో జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా 45 సంవత్సరాల వయస్సు వచ్చిన వారికి వైఎస్ఆర్ పథకాన్ని వర్తింపజేసేందుకై సోమవారం నుండి సచివాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. వీరితోపాటు నిర్దేశించిన వయోపరిమితి కలిగి సాంకేతిక కారణాల వల్ల వైఎస్ఆర్ చేయూత పథకం వర్తించనివారు కూడా ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హత కలిగిన ఇటువంటి వారికి..కొత్తవారికి సెప్టెంబర్ నెలలో నగదు జమ చేయడం జరుగుతుందన్న పీడీ గతంలో నగదు తీసుకొని ఇప్పుడు 60 సంవత్సరాలు దాటిన వారికి ఈ పథకం వర్తించదన్నారు.

**22న నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం** కాగా జిల్లాలో యువతకు ఆసక్తి గల రంగాలలో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం (22వ తేదీ) కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతుందని కమిటీ కన్వీనర్ అయిన డిఆర్‌డిఏ ప్రాజెక్టడ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా గల ఈ కమిటీలో సభ్యులైన జిల్లా ఉపాధి కల్పనాధికారి, మెప్మా పీడీ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల ప్రిన్స్‌పాల్స్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు. నిరుద్యోగులను గుర్తించడం..వారికి ఆసక్తి వున్న రంగాలలో శిక్షణ ఇప్పించడం..ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు.

## ఎంపి ఆదాలను కలసిన కమిషనర్ హరిత



**నెల్లూరురూరల్, ఆగష్టు20 ప్రభాతవార్త** నగరపాలకసంస్థ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన హరిత శనివారం నగరంలోని సంగృహంలో నెల్లూరు పార్లమెంటుసభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని వివిద అభివృద్ధి కార్యక్రమాలను ఈసందర్భంగా సమీక్షించారు.

## రెడ్‌క్రాస్ క్రాస్‌కు త్రెడ్‌మిల్‌ను వితరణ చేసిన ప్రియదర్శిని లైన్స్ క్లబ్ నెల్లూరు




**నెల్లూరు ఆగస్టు 20, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి, ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్‌కు శనివారం ఆ స్పాస్టిక్ సెంటర్‌లో ఉన్న చిన్నపిల్లల వినియోగార్థం రూ.30 విలువ చేసే త్రెడ్‌మిల్‌ను పిఎన్ఆర్ అధినేత బాదం.శరత్, నెల్లూరు ప్రియదర్శిని లైన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు సంస్థ ద్వారా రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో బాదం.శరత్ సతీమణి హేమలత ఆమె తల్లి సరోజని సంస్థ అధ్యక్షురాలు సువర్ణ, కార్యదర్శి అఖిల, కోశాధికారి కళ్యాణిలు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ పినాకిని ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు అవసరమైన వనరులు, పరికరములు అందచేస్తామని వెల్లడించారు. మునగా.వెంకటేశ్వర్లు సతీమణి వెంకటలక్ష్మిల పెళ్ళి రోజును పురస్కరించుకుని పిల్లలకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కన్వీనర్ నేతాజీ.సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ గురునాధరావులు పాల్గొన్నారు

## ఇంటిస్థల వివాదంపై విచారణ



**వరికుంటపాడు, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మండలంలోని నల్లబోతులవారిపల్లి గ్రామంలో ఒక ఇంటిస్థలంపై ఇద్దరు వ్యక్తులు నానంటే నాది అంటూ వివాదాలు సృష్టించుకోవడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు ఆపంచాయతీ చేరింది.దాంతో మండల సర్వేయర్ స్థలాన్ని పరిశీలించి సర్వేచేసి నివేదికను తహసిల్దారుకు అందజేస్తామన్నారు.2007వ సంవత్సరంలో అప్పటి తహసిల్దార్ బండారు.వెంకటేశ్వర్లు,కంచర్ల.వెంకటేశ్వర్లుకు నాలుగు సెంట్లు చొప్పున పొజిషన్ సర్టిఫికేట్ ఇచ్చారని ఐతే కొంతమంది వ్యక్తులు ఆస్థలాన్ని అక్రమించి వాడుకుంటున్నారని మండల తహసిల్దారుకు ఫిర్యాదు చేశారు.ఇద్దరు వ్యక్తులకు హద్దులు చూపించమని తహసిల్దార్‌కు విన్నవించారు.

## దోమల నిర్మూలనతోనే వ్యాధులు దూరం



**నెల్లూరు ఆగస్టు 20, ప్రభాతవార్త-వైద్యం** దోమల నిర్మూలనతోనే సీజనల్ వ్యాధులను నిర్మూలించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యాశాఖాధికారి ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో రాబోవు 25 ఏళ్ళు జనాభా డెంగ్యూ బారినపడతారని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించిందన్నారు. డెంగ్యూ బారినపడకుండా ఉండాలంటే వారానికి ఒకరోజు ఇంటిలో నిల్వ ఉంచిన మంచినీరును తొలగించాలని సూచించారు. మామూలుగా మురుగునీటిలో ఉండే దోమల వల్ల మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ వ్యాధులు సోకవని, నిల్వ ఉంచిన మంచినీటి నుంచే దోమల లార్వాలు ఉత్పత్తి అవుతాయని అవి కుట్టడం వల్లే సీజనల్ వ్యాధులు వస్తాయని పెంచలయ్య తెలిపారు. మీ ఇంటిలో, మీ ఇంటి పరసర ప్రాంతాల్లో కూడా, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డాక్టర్.పెంచలయ్య తెలిపారు. వారంలో ఒకసారి మన ఇంటిలో పాత్రల్లో నీటిని నింపుకుని నిల్వ ఉంచుతున్న పాత్రలను తొలగించి ఆరబెడితే దోమ లార్వాల ఉత్పత్తిని నియంత్రించవచ్చన్నారు. వారంలో ఏరోజునైన ఒక రోజును అందరూ డ్రైడే–ఫ్రైడేగా పాటిస్తూ దోమ గుడ్డుల ఉత్పత్తిని అరికట్టాలని కోరారు. తద్వారా సీజనల్ వ్యాధుల రాకుండా నియంత్రించవచ్చని ఆయన వెల్లడించారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి ఈ.హుస్సేనమ్మ, ఎన్‌సిడి నోడల్ అధికారి వెంకటరమణలు మాట్లాడుతూ మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ, ఫైలేరియాసిస్ పరీక్షలను ప్రత్యేకించి స్థానిక దర్గామిట్టలో సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రి (జీజీహెచ్), కావలి, ఆత్మకూరు, కందుకూరు ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే ఉన్నాయని ఏవరైనా సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉంటే తక్షణమే పైన తెలిపిన ఆయా ప్రాంతాలవాసులు ఆ వైద్యశాలలకు వెళ్ళి పరీక్షలు చేయించుకుని మందులు వాడవచ్చన్నారు. జిల్లాలోని ప్రతి పీహెచ్‌సీ, యుపీహెచ్‌సీల్లో డెంగ్యూ కిట్లను ఉంచామని వారు వెల్లడించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడవాపు, ఫైలేరియాసిస్ వ్యాధులు రావడానికి అనాఫిలిస్, కూలెక్స్, ఎడిస్, మాన్సోనియా, ఆర్మిజరిస్ ఈ ఐదు రకాల దోమలే కారణమన్నారు. వీటిని అరికట్టాలంటే నీటి నిల్వలను ఇళ్ళలో ఉంచకూడదని వారు వివరించారు. ఆగస్టు 20 ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 9గంటలకు నగరంలోని సంతపేట కూడలి నుంచి డీఎంహెచ్ఓ కార్యాలయం వరకు నర్సింగు విద్యార్థులు, పీఎంపీలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జెండా ఊపి డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య ప్రారంభించి, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ విలేఖరుల సమావేశానికి ముందుగా సీజనల్ వ్యాధులు ఏ కీటకంతో వ్యాధులు ప్రబలుతున్నాయో కనుగొన్న ప్రముఖ బ్రిటన్ శాస్త్రవేత్త సర్ రొనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ ప్రొగ్రామ్ అధికారి దయాకర్, డెమో శ్రీనివాసరావు, డాక్టర్ ప్రమోద్, సబ్ యూనిట్ అధికారి వర్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు శాకవరపు.వేణుగోపాల్, పిఎంపి సభ్యులు, సూపర్‌వైజర్ సతీష్, లక్ష్మినారాయణ, మలేరియా సిబ్బంది, ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌డివిజన్ మార్పుపై ఎస్ఈని నిలదీత

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త** జలవనరులశాఖ పరిధిలోని సంగం ఆనకట్ట బుచ్చిరెడ్డిపాలెం సబ్‌డివిజన్ నుండి ఆత్మకూరు డివిజన్‌లో కలపడంపై శనివారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం తీవ్రంగా ఖండించింది. సమావేశంలో పాల్గొన్న జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ వీరి చలపతితోపాటు జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి, సభ్యులు ఈ విషయంపై జలవనరులశాఖ ఎస్ఈ కృష్ణమోహన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సంగం ఆనకట్ట 1890 నుండి బుచ్చిరెడ్డిపాలెం సబ్‌డివిజన్ పరిధిలోనే వుందని ఎస్ఈ ఏకపక్షంగా ఎమ్మెల్యేలను..ఉన్నతాధికారులను సంప్రతించకుండా నాన్‌డెల్టా ప్రాంతమైన ఆత్మకూరులోని సబ్‌డివిజన్‌కు ఎలా కలుపుతారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. సంగం అనకట్ట కోవూరు, కావలి, నెల్లూరుసిటీ, నెల్లూరురూరల్, సర్వేపల్లి నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తుందన్న వారు అటువంటి ఆనకట్టను ఎటువంటి సంబంధం లేని ఆత్మకూరు సబ్‌డివిజన్‌లో కలపడం ఏమిటన్నారు. దీనివల్ల సాగునీటి విడుదలకు..వరదలు తదితరాల సమయంలో అధికారుల మధ్య సమన్వయం లోపించే పరిస్థితి ఏర్పడుతుందన్న దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి, వీరి చలపతి, సభ్యులు సబ్‌డివిజన్లను మార్పుచేస్తూ ఎస్ఈ కృష్ణమోహన్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈతో వారు వాగ్వివాదానికి దిగారు. ఇందుకు ఎస్ఈ సమాధానమిస్తూ ఆత్మకూరు ఎమ్మెల్యే ఇచ్చిన లేఖ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని. చీఫ్ ఇంజనీర్‌తో సంప్రతించే సంగం ఆనకట్టను ఆత్మకూరు సబ్‌డివిజన్‌కు కలపడం జరిగిందన్నారు. దీనిపై అభ్యంతరాలు రావడంతో ప్రస్తుతం ఆ ప్రక్రియను నిలిపివేశామన్నారు. ఈ దశలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుంటూ అటువంటి నిర్ణయాలు తీసుకునేటప్పుడు తనను సంప్రతించాలి కదా..అంటూ ఎస్ఈని ప్రశ్నించి డివిజన్ మార్పుకు సంబందించిన ఫైల్ తన వద్దకు తీసుకురావాలంటూ ఆదేశించడంతో సమావేశం సద్దుమణిగింది. ఇక గత వ్యవసాయ సీజన్‌కు సంబంధించి ఈ–క్రాప్ నమోదు..విఏఏల సస్పెన్షన్, ధాన్య తోలిన రైతులకు ఇంకనూ డబ్బులు రాకపోవడంపై చైర్మన్‌తోపాటు జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు వ్యవసాయశాఖ అధికారులపై, పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మపై విరుచుకుపడ్డారు.